క్లుప్తంగా

ఉపాధ్యాయుడిపై దాడి అప్రజాస్వామికం

తెయూ(డిచ్‌పల్లి): కోటగిరి ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మల్లిఖార్జునపై దాడి అప్రజాస్వామికమని తెలంగాణ యూనివర్సిటీ అంబేడ్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఎస్ఏ) నాయకులు, బీవీఎం నాయకులు పేర్కొన్నారు. తెయూ క్యాంపస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దాడిని ఖండిస్తున్నామన్నారు.
నిజామాబాద్‌అర్బన్: నగరంలో శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ మాట్లాడుతూ.. కోటగిరి టీచర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జయన్న సేవలు మరువలేనివి



నిజామాబాద్‌నాగారం: ఉపాధి, శిక్షణ శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేసి ఇటీవల మరణించిన గోగుల జయన్న సేవలు మరువలేనివని రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ మచందర్ కొనియాడారు. ప్రభుత్వ బాలికల ఐటీఐలో శుక్రవారం జయన్న సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా జయన్న చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాంమోహన్‌రావు, బాలికల ఐటీఐ ప్రిన్సిపాల్ లక్ష్మణ్, మాజీ ప్రిన్సిపాల్ స్వామి దాస్, ప్రిన్సిపాల్ యాదగిరి, ఉపాధి-శిక్షణా శాఖలోని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సంఘర్షణ యాత్రను జయప్రదం చేయండి



నిజామాబాద్‌నాగారం: 9న రవాణా రంగ సంఘర్షణ యాత్ర జిల్లాకు రానున్నదని యాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్యాల గోవర్ధన్ పేర్కొన్నారు. నాందేవ్‌వాడలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ.. జిల్లాలోని రవాణా రంగ కార్మికులు యాత్రకు స్వాగతం పలకలన్నారు. సీఐటీయూ జిల్లా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



నిజామాబాద్ నాగారం: రాష్ట్రస్థాయి సీనియర్ నెట్ బాల్ చాంపియన్‌షిప్‌కు నవీపేట జెడ్పీ హెచ్ఎస్ విద్యార్థులు అర్జున్(10వ తరగతి), జగదీష్(9వ తరగతి) ఎంపికయ్యారు. వీరు ఈ నెల 6 నుంచి 8వరకు ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నీలో పాల్గొననున్నారు. ఈసందర్భంగా ఎంఈఓ గణేష్‌రావు, హెచ్ఎం అనురాధ, పీడీ డాక్టర్ అబ్బాపూర్ రవిలు విద్యార్థులను అభినందించారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు ..



ఇందల్వాయి: ఈ నెల 21 నుండి 23 వరకు వరంగల్‌లో జరిగే సీనియర్ బాలుర సాఫ్ట్‌బాల్ పోటీలకు నల్లవెల్లి విద్యార్థి గంగచరణ్ ఎంపికైనట్లు సర్పంచ్ విజయలక్ష్మారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా గంగచరణ్‌ను సర్పంచ్, డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్ అభినందించి, రూ.5వేల నగదు అందించారు.

జేఏసీ రాష్ట్ర చైర్మన్‌ను కలిసిన జిల్లా నాయకులు



సుభాష్‌నగర్: ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మామిళ్ల రాజేందర్, టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్‌ను హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో శుక్రవారం జిల్లా నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్, టీఎన్‌జీవోస్ జిల్లా కార్యదర్శి సంఘం అమృత్‌కుమార్, నాయకులు తదితరులు ఉన్నారు.

బిల్లుల చెల్లింపులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి
- అధికారులతో కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి, పాల్గొన్న అధికారులు

సుభాష్‌నగర్: మన ఊరు – మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు పూర్తయిన వెంటనే బిల్లుల చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నారాయణరెడ్డి సంబంధిత ఏఈలను ఆదేశించారు. శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మన ఊరు – మన బడి, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ, క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, హరిత హారం, పల్లె ప్రకతి, మినీ బృహత్ పల్లె ప్రకృతి వనాలు, పారిశుద్యం నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిధులు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో పనులు చేసిన ఏజెన్సీలకు బిల్లులు చెల్లించడంలో ఎందుకు ఆలస్యం అవుతోందని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే బుధవారం నాటికి పరిస్థితిలో మార్పు రావాలని, పద్ధతి మార్చుకొని వారిపై సస్పెన్షన్ వేటు వేస్తామని హెచ్చరించారు. అన్ని గ్రామ పంచాయతీలు, ఆవాస ప్రాంతాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు కావాల్సిందేనన్నారు. బృహత్, మినీ బృహత్ పల్లె ప్రకృతి వనాల నిర్వహణను క్రమం తప్పకుండ పర్యవేక్షణ చేయాలని డీఆర్డీఓను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీలో మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ సూచించారు. జెడ్పీ సీఈవో గోవింద్, డీపీవో జయసుధ, మెప్మా పీడీ రాములు, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావు, జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

అర్బన్ పార్క్ పనుల పరిశీలన

మాక్లూర్: మండలంలోని అడవి మామిడిపల్లి శివారు చిన్నాపూర్ అడవిలో రూపుదిద్దుకుంటున్న అర్బన్ పార్కు పనులను శుక్రవారం కలెక్టర్ నారాయణరెడ్డి పరిశీలించారు. పనులు నత్తనడకన సాగుతున్నాయంటూ సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే సీఎం అర్బన్ పార్కును ప్రారంభించటానికి విచ్చేస్తున్నట్టు తెలిపారు. అర్బన్ పార్క్ పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాంచంద్రాపల్లి శివారులో నాట్లు వేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారి మంచి చెడులు అడిగి తెలుసుకున్నారు.



పార్కు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

పెర్కిట్(ఆర్మూర్): అంకాపూర్ గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్‌ను కలెక్టర్ నారాయణరెడ్డి పరిశీలించారు. ప్లాంటేషన్ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ కిషోర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

డిచ్‌పల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్కీంలలో విధులు నిర్వహిస్తున్న వర్కర్ల సమస్యలను పరిష్కరించానలి తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ.రమేష్‌బాబు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఆయన యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం తదితర 72 స్కీమ్‌లలో దేశవ్యాప్తంగా కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు స్కీం వర్కర్లపై నిర్లక్ష్య ధోరణి విడనాడి వారికి కనీసవేతనం నెలకు రూ.26వేలు, రూ.10వేలు పెన్షన్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.



డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు

యూనియన్ మండల ప్రతినిధులు శుభంరాణి, స్రవంతి, జ్యోతి, శివరంజని, సులోచన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సంఘం మండలాధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ కోరారు. ఈమేరకు శుక్రవారం వారు మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ గఫార్‌మియాకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది శాంత, జయంతి, సుజాత, సరిత తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ మండల కేంద్రంలో..

బీఆర్ఎస్ బూత్ కమిటీల నియామకం

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ ఆధ్వర్యంలో పార్టీ బూత్ లెవల్ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీఎస్ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు బూత్‌లెవల్ కమిటీలను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయిలు, గడ్డం గంగాధర్, డాక్టర్ షాదుల్లా, యూసుఫ్, యేన్నోళ్ల రాజు, గంగి సాయిలు, సంజయ్‌కుమార్, లాయక్ అలీ, భూపతి, కిషోర్, సాగర్, గంగాధర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బూత్‌లెవల్ కమిటీలకు నియామక పత్రాలను అందజేస్తున్న బీఆర్ఎస్ నయాకులు

బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇవ్వడం ఖాయం

సుభాష్‌నగర్: బీఆర్ఎస్‌పై ప్రజల్లో రోజురోజుకూ వ్యతిరేకత పెరిగిపోతోందని, బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని జీహెచ్ఎంసీ మాజీ మేయర్, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ పాలక్ బండ కార్తీకరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారని, బూత్‌స్థాయి కార్యకర్తలు బేస్‌మెంట్ లాగా పని చేస్తారని పేర్కొన్నారు. శనివారం శ్రీరామాగార్డెన్‌లో నిర్వహించనున్న అర్బన్ నియోజకవర్గ పోలింగ్ బూత్ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు. నాయకులు ప్రభారీ ధీరజ్ రెడ్డి, కార్పొరేటర్లు న్యాలం రాజు, స్రవంతిరెడ్డి, ప్రవళిక, శివప్రసాద్, నారాయణ యాదవ్, మాస్టర్ శంకర్, వీరేందర్, మెట్టు విజయ్, మమత, ఖైజర్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

వేములవాడలో అర్బన్ ఎమ్మెల్యే పూజలు



నిజామాబాద్ సిటీ: వేములవాడ రాజరాజేశ్వర స్వామిని శుక్రవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దేవాదాయ శాఖ ఈవో అల్లి శంకర్, అధికారులు, ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం చైర్మన్ తాటికొండ పవన్ ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కును తీర్చుకున్నారు. స్థానిక కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

రైల్వేస్టేషన్ ఏర్పాటు కోసం సంతకాల సేకరణ

ఎడపల్లి(బోధన్): మండలంలో రైల్వేస్టేషన్ ఏర్పాటు కోసం జంలం గ్రామంలో శుక్రవారం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు గుమ్మల గంగాధర్ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే అధికారులు స్పందించి ప్రయాణికుల అవసరాల నిమిత్తం స్టేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని డీఈవో కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

టూవీలర్ మెకానిక్ అసోసియేషన్..



నిజామాబాద్‌అర్బన్: నగర టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ క్యాలెండర్‌ను శుక్రవారం అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ధర్మపురి సంజయ్, న్యాయవాది సంఘం లీగల్ అడ్వైజర్ రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ (రాజు), సభ్యులు తదితరులు ఉన్నారు

లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్..

నిజామాబాద్‌అర్బన్: నగరంలో శుక్రవారం లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ క్యాలెండర్‌ను మేయర్ దండు నీతూకిరణ్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు రాథోడ్ జీవన్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్ మండల కేంద్రంలో..

రుద్రూర్: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఎంఈవో శాంతకుమారి ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు సత్యనారాయణ, నగేష్, సీఆర్పీ అంబర్‌సింగ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాచారం..

వాహనాల వేలం పాట

సిరికొండ: వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు ఈనెల 10న భీంగల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ వేణుమాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. రెండు బజాజ్ డిస్కవర్ వాహనాలు,రెండు హీరో హోండా వాహనాలు,ఒక సుజుకి వాహనాని కి వేలం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.వేలంలో పాల్గొనాలనుకునేవారు భీంగల్ ఎక్సైజ్ స్టేషన్ లో ఉన్న వాహనాలను తనిఖీ చేసుకోవాలన్నారు.

18 నుంచి ఎండీఎం కార్మికుల రిలే దీక్షలు

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో ఈనెల 18నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చక్రపాణి శుక్రవారం తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం ఎంఈవో కార్యాలయంలో నోటీస్ అందించారు.

నూతన కార్యవర్గం..

జిల్లా అథ్లెటిక్ సంఘం..



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సారంగపానీ ఆదేశాల మేరకు జిల్లా నూతన కమిటీని సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రత్నాకర్‌నరాల, ఉపాధ్యక్షుడు మార్టిన్, వైఆర్ డేవిడ్, వెంకటేశ్వర్లు, కపిల్, ప్రధాన కార్యదర్శి రాజాగౌడ్, జాయింట్ కార్యదర్శి రాజు, రాధిక, నరేష్, ప్రశాంత్, కోశాధికారి గంగాధర్‌గౌడ్, సభ్యులు స్రవంతి, మధు, రాజు, జి స్రవంతి, మహేష్, పవన్, సాయికుమార్‌లు ఎన్నికయ్యారు. జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తెన్న, ఒలింపిక్‌సంఘం జిల్లా కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య నూతన కమిటీని అభినందించారు.

రామాలయంలో అన్నదానం



నిజామాబాద్ సిటీ: నగరంలోని న్యాల్‌కల్‌రోడ్డు కోదండ రామాలయంలో శుక్రవారం రాజరాజేశ్వరి పౌర్ణమి అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కొండ నాగేంధర్ గుప్తా, కోశాధికారి బెజుగం రాజు గుప్తా, ఉపాధ్యక్షుడు మోటూరి వెంకటేశం గుప్తా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

హాకీ క్రీడా సామగ్రి వితరణ



సిరికొండ: మండలంలోని తూంపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చిట్టాపూర్ గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి హాకీ క్రీడా సామగ్రిని వితరణ చేసినట్లు పీఈటీ నాగేష్ శుక్రవారం తెలిపారు.సర్పంచ్ బాలమణిమల్లేష్, హెచ్ఎం సత్యం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్సిటీలోని ఖాళీ సీట్లను భర్తీ చేయాలి



తెయూ వీసీ రవీందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్ కళాశాలల్లో వివిధ పీజీ కోర్సుల్లో ఖాళీగా ఉన్న 251 సీట్లను స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, యూనివర్సిటీ అధ్యక్షుడు సంతోష్ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం తెయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ విద్యావర్ధినిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఏటా తెయూలో పెద్ద సంఖ్యలో సీట్లు ఖాళీగా మిగిలిపోతున్నాయని, వీటిని భర్తీ చేయకపోవడంతో గ్రామీణ పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే ఖాళీ సీట్లను స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు శివసాయి, శేషు, అశ్వనాథ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

లైబ్రరీకి హిందీ పుస్తకాలు వితరణ..

నిర్మల్ జిల్లా బైంసాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్ సెంట్రల్ లైబ్రరీకి 20 హిందీ పుస్తకాలను వితరణ చేశారు. ఈ మేరకు పుస్తకాలను తెయూ వీసీ ప్రొఫెసర్ డి.రవీందర్, ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధినిలకు శుక్రవారం అందజేశారు.

పోడు రైతులకు న్యాయం చేయాలి

ఇందల్వాయి: మండలంలోని పోడు రైతులకు న్యాయం చేయాలని మండల పరిషత్ సభ్యులు తీర్మానించారు. మండలకేంద్రంలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ రమేష్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. మన ఊరు-మనబడి పనులు ముందుకు సాడగం లేదని పలువురు ఎంపీటీసీలు తెలిపారు. జెడ్పీటీసీ సుమనరెడ్డి, ఎంపీడీవో రాములు నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ఆకట్టుకున్న ఫ్రెషర్స్ పార్టీ





నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో శుక్రవారం కొత్తగా విద్యా సంవత్సరంలో చేరిన మెడికోలకు నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ ఆకట్టుకుంది. ఈసందర్భంగా 2020 బ్యాచ్ మెడికోలు 2022 బ్యాచ్ మెడికోలకు స్వాగతం పలికారు. అనంతరం మెడికోలు జానపద, సాంస్కృతిక గేయాలకు నృత్యాలు చేసి అలరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

నిజామాబాద్‌నాగారం: మెడికోలకు చట్టాలపై అవగాహన ఉండాలని లూబియా యూనివర్సిటీ డాక్టర్ ఆశీష్, అహ్మదాబాద్ మెడికల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణచైతన్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం వారు మెడికోలకు అవగాహన కల్పించారు. వైద్య విద్యార్థులు చట్టాలపై సాధ్యమైనంతగా క్షుణ్ణంగా పరిశీలన చేయాలన్నారు. అనంతరం డాక్టర్‌లను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ నాగమోహన్, డాక్టర్ సుధాకర్‌బాబు, జలగం తిరుపతిరావు, వైద్యులు పాల్గొన్నారు.



డాక్టర్ కృష్ణ చైతన్యను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా, వైద్యులు

బాధితుడికి చేయూత

నిజామాబాద్‌నాగారం: నగరానికి చెందిన లక్కపత్రి రాము ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో బాధితుడికి చికిత్స నిమిత్తం శుక్రవారం శ్రీలక్ష్మీ చేయూత సేవా సమితి సభ్యులు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. సమితి ప్రధాన కార్యదర్శి ఆలువాల లక్ష్మణ్, శ్యామ్ కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	55,900	వెండి (కిలో)	69,000
22 క్యారెట్స్	51,555		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు


	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	25	40	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	20	40	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	15	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	30	50
పుదీనా	30	50			

- ఇందూరు

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్-1-ధమాకా (తెలుగు)-10.50, 01.35, 4.35, 7.25, 10.15
స్క్రీన్-2-అవతార-(తెలుగు)3డీ-12.30,10.20
18 పేజీలు-తెలుగు -4.10
ఒక్కడు -తెలుగు -7.00
స్క్రీన్-3- ఒక్కడు -9.50,1.00,4.10
అవతార-(తెలుగు)-3డీ-7.20
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1-వెడ్(మరాఠీ)- 11.40, 6.50,10.00
- అవతార్(3డీ)తెలుగు-2.50
స్క్రీన్-2-అవతార్(3డీ)-(తెలుగు)-11.00
6.10,10.10 -వెడ్(మరాఠీ)-3.00
స్క్రీన్-3-18పేజీలు-(తెలుగు)-10.40,1.40
7.40 - ధమాకా-(తెలుగు)-4.40,10.40
దేవి ధమాకా
నటరాజ్ కింగ్‌డమ్ ఆఫ్ ది డైనోసోర్స్
లలితామహల్ ఒక్కడు
శ్రీదేవి ఎఫ్ఎం-2 డబుల్‌మస్తీ
విజయ్ అవతార్2(3డీ)-(తెలుగు)